St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 261 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 26 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 261 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 26 July 2025 PAGES : 8 PRICE : 3/-


# ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్...

## బోర్డులు ఏర్పాటు చేయాలి



**ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

**బస్సులకు ముందు, వెనుక వైపులా బోర్డులు పెట్టాలని సీఎం ఆదేశం**

**పథకం విజయవంతం చేసిన మహిళలకు చంద్రబాబు ధన్యవాదాలు**

**ఆర్టీసీలో 100 శాతానికి చేరిన ఆక్యుపెన్సీ రేషియో**

**మహిళా ప్రయాణికుల శాతం 40 నుంచి 65 శాతానికి పెరుగుదల**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకానికి మరో కీలకమైన సాంకేతిక హంగు చేరనుంది. ఇకపై మహిళలు బస్టాపుల్లో బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా, తమ స్మార్ట్‌ఫోన్లలోనే బస్సు ఎక్కడుందో తెలుసుకునేలా 'లైవ్ ట్రాకింగ్' వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలో ఆర్టీసీ పనితీరుపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే, మహిళలు తమ ప్రయాణ సమయాన్ని కచ్చితంగా ప్లాన్ చేసుకోవడానికి వీలు కలుగుతుందని, ఇది వారి సమయాన్ని ఆదా చేయడమే కాకుండా భద్రతను కూడా పెంచుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

**ముందుగా గుంటూరులో పైలట్ ప్రాజెక్ట్**

లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించగా, రాబోయే రెండు మూడు రోజుల్లోనే గుంటూరు డిపో పరిధిలో దీనిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తామని ఆర్టీసీ అధికారులు బదులిచ్చారు. అక్కడి ఫలితాలను బట్టి, దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్త్రీ శక్తి బస్సులకు ఈ సదుపాయాన్ని విస్తరిస్తామని వారు ముఖ్యమంత్రికి వివరించారు. దీనితో పాటు, స్త్రీ శక్తి పథకం కింద నడుస్తున్న 8,458 బస్సులకు స్పష్టంగా కనిపించేలా ముందు, వెనుక భాగాల్లో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని కూడా సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు సంయమనంతో వ్యవహరించాలని -మిగతా 2లో

# ఇది ఆరంభం మాత్రమే

**మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి**

**తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి**

**మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన**

**సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు**

**విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు -మిగతా 2లో

# కూటమి ప్రభుత్వంపై విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుంది: మంత్రి గొట్టిపాటి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

కూటమి ప్రభుత్వంపై విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. వైకాపా తప్పుడు ప్రచారాలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. 'సూపర్ సిక్స్' అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు.

ఆచరణ సాధ్యం కాని హామీలతో ఒక్క అవకాశం అంటూ గతంలో జగన్ అధికారంలోకి వచ్చారని -మిగతా 2లో

# జగన్ పాలననే కాదు.. ఆర్థిక వ్యవస్థనూ కుప్పకూల్చారు: యనమల



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

జగన్ పరిపాలనను మాత్రమే కాకుండా ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయం, తయారీ, పర్యాటకం వంటి ఉప రంగాలను కూడా కుప్పకూల్చారని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. దీంతో రాష్ట్రానికి, ప్రజలకు భారీ జరిమానా విధించినట్లయిందన్నారు. నిరుద్యోగం పెరిగి, పేదల ఆదాయాలు తగ్గాయని వెల్లడించారు. "పేదలు సంతోషంగా ఉండటం జగన్‌కు ఇష్టముండదు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను చూసి ఆయన ఓర్వలేకపోతున్నారు. పెట్టుబడులు పెట్టవద్దని లేఖలు రాస్తున్నారు. కూటమి ప్రభుత్వ ప్రణాళికలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన తీరు.. నేరపూరిత వైఖరిని తలపిస్తోంది" అని యనమల విమర్శించారు.

# సరిహద్దుల్లో పాక్ డ్రోన్లు.. అప్రమత్తమైన భద్రతా దళాలు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 25)**

నియంత్రణ రేఖ వెంట పాక్ డ్రోన్లు కలకం సృష్టించాయి. గగనతలంలో పాక్ డ్రోన్లను గుర్తించిన భారత్ భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ఆదివారం రాత్రి సరిహద్దు అవతలి నుంచి ఆరు డ్రోన్లు ఎగురుతూ వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఐదు నిమిషాల్లో అవి తిరిగి పాక్ భూభాగంలోకి వెళ్లాయన్నారు. నిఘా కోసం దాయాది దేశం వీటిని ప్రయోగించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. డ్రోన్లు ఆయుధాలు, మాదకద్రవ్యాలను జారవిడిచి ఉంటాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. డ్రోన్ల కదలికను గుర్తించిన అన్ని ప్రాంతాల్లో సోమవారం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గత కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు పలు ఆయుధాలు, మాదకద్రవ్యాలను జారవిడుస్తుండడం పెద్ద సమస్యగా మారిందని అధికారులు పేర్కొన్నారు.

పహల్గాం దాడి అనంతరం భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉగ్రవాదులు చొరబడకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో భారత సైన్యం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ చేసే డ్రోన్ దాడులను తిప్పికొట్టేందుకు పటిష్ఠమైన చర్యల్లో భాగంగా బీఎస్ఎఫ్ అధికారులు సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ స్క్వాడ్రన్‌ను ఏర్పాటు చేశారు. సరిహద్దు వెంబడి నిఘా ఉంచడంతో పాటు, శత్రు సేనల కదలికల్ని గమనించడం, దాడుల్లో పాల్గొనడం వంటి కార్యకలాపాల్లో వీటిని వినియోగించనున్నారు.

# భారత్-అమెరికా మధ్య ట్రంప్ పెట్టిన మరో చిచ్చు..



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 25)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్–అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్యఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. -మిగతా 2లో

# ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం.. లబ్ధిదారులకు అందజేసిన మంత్రి నాదెండ్ల



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఏసీబీ కోర్టులో చెవిరెడ్డికి లభించని తక్షణ ఊరట

**లిక్కర్ కేసులో మధ్యంతర, రెగ్యులర్ బెయిల్ కోరుతూ చెవిరెడ్డి పిటిషన్**

**ఏసీబీ కోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తి**

**మధ్యంతర బెయిల్‌పై విచారణ రేపటికి వాయిదా**

**రెగ్యులర్ బెయిల్‌పై సెప్టెంబర్ 2న విచారణ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 25)**

ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి జైల్లో ఉన్న వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి తక్షణ ఊరట లభించలేదు. ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై విచారణను ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. తనకు మధ్యంతర బెయిల్ లేదా రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై ఈరోజు విచారణ చేపట్టిన కోర్టు ఇరుపక్షాల వాదనలను క్షుణ్ణంగా పరిశీలించింది. వాదనలు ముగిసిన అనంతరం, మధ్యంతర బెయిల్‌పై విచారణను రేపటికి, రెగ్యులర్ బెయిల్‌పై విచారణను సెప్టెంబర్ 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు. కోర్టు నిర్ణయంతో చెవిరెడ్డి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది. -మిగతా 2లో

# అధికారాన్ని హరించనున్న భాజపా: ఖర్గే

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 25)**

ఓట్లచోరీ తర్వాత భాజపా ఇప్పుడు అధికారాన్ని హరించే పనిలో నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చివేసి, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచేందుకు బిల్లులు తెస్తున్నారని మండిపడ్డారు. హరియాణా, మధ్యప్రదేశ్‌ల డీసీసీల నూతన అధ్యక్షులతో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకునే హక్కును ఈ బిల్లులు కాలరాస్తాయని, ఇవి ప్రజాస్వామ్యంపై బుల్‌డోజర్లు నడపడం వంటివని వివరించారు.



# కంభం పట్టణంలో రెచ్చిపోతున్న దొంగలు

## రెండు తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.15 వేలు నగదు చోరీ





(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగష్టు 25)

కంభం పట్టణంలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఏదైనా ఊరికి వెళ్లాలంటే భయపడుతున్న ప్రజలు. కంభం పట్టణంలోని శిరిడి సాయి నగర్‌లో ఆదివారం రాత్రి చోరీ జరగగా సోమవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం మట్టిమల భాస్కర్ తన కుటుంబంతో కలిసి ఆదివారం బోగోలు అనే ఊరికి వెళ్ళాడు. తిరిగి సోమవారం ఇంటికి చేరుకోగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడం చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే హుటాహుటిన పోలీసులు బాధితుడిని ఇంటివద్దకు చేరుకొని పరిశీలించగా ఇంటి తాళాలు, బీరువా పగలగొట్టి బీరువాలోని బట్టలు పడేసి బీరువాలోని రెండు తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.15,000 నగదు చోరీ అయినట్లు పోలీసులు గుర్తించారు.పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కంభంలో ఈ మధ్య దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున తగిన చర్యలు తీసుకొని తొందరగా దొంగలను పట్టుకొని ఇకపై దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగష్టు 25)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ విభాగం సహకారంతో సోమవారం గ్రో ఆర్గనైజేషన్ సిసి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు ఒంగోలు మండలం, ఉలిచి గ్రామంలో హై స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ పీరు బాషా మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపించదుతూ హెచ్ఐవి యొక్క లక్షణాలు మరియు అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలాగా కలిసి జీవించాలో హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధము గురించి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి హెచ్ఐవి యాక్ట్ 2017, ఏఆర్టి మందులు, ఏపీఎస్ఏసీపీఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలుపుతూ మీ ద్వారా తెలియని వారికి తెలియపరచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ సీహెచ్ కోటేశ్వరరావు, స్కూల్ టీచర్ మాధవరావు, గ్రో స్టాఫ్ పద్మ ఫిలోమైనా, ఆర్ భవాని, విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 104 సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, ఏఎన్ఎం, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్...

ఆర్టీసీ సిబ్బందికి ఆయన సూచించారు.పథకం గ్రాండ్ సక్సెస్.. మహిళలకు సీఎం ధన్యవాదాలు 'స్త్రీ శక్తి' పథకం అమలుపై ముఖ్యమంత్రి ఆరా తీయగా, ఇది అద్భుతమైన విజయం సాధించిందని అధికారులు తెలిపారు. పథకం ప్రారంభానికి ముందు ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతం మధ్య ఉండేదని, ఇప్పుడు రాష్ట్రంలోని 60 డిపోల పరిధిలో బస్సులు 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వివరించారు. మహిళా ప్రయాణికుల సంఖ్య 40 శాతం నుంచి ఏకంగా 65 శాతానికి పెరిగిందని గణాంకాలతో సహా తెలిపారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర మహిళలు ఎంతో చైతన్యవంతులని, ప్రభుత్వ పథకాలను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకుంటున్నారని ప్రశంసించారు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని, అవసరమైతేనే ప్రయాణాలు చేస్తూ మహిళలు ప్రభుత్వానికి సహకరిస్తున్నారు. వారి సహకారంతోనే ఈ పథకం ఇంత పెద్ద విజయం సాధించింది. వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తే, ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చామని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల విద్యార్థినులు, మహిళలకు బస్ పాసుల కోసం క్యూ లైన్లలో నిలబడే శ్రమ తప్పిందని, ఆర్టీసీలో సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సమీక్షలో భాగంగా ఆర్టిక్యులేటెడ్ ఈ-బస్సుల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## ఇది ఆరంభం మాత్రమే

బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు.

ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# ఏసీబీ కోర్టులో చెవిరెడ్డికి లభించని తక్షణ ఊరట

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాల విధానంలో భారీగా అవకతవకలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై లోతైన దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసింది. సిట్ అధికారులు జరిపిన విచారణలో భాగంగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కసిరెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం వారంతా బెయిల్ కోసం న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేయగా, వాటిపై విచారణలు కొనసాగుతున్నాయి.

# ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం.. లబ్ధిదారులకు అందజేసిన మంత్రి నాదెండ్ల

"సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం. భవిష్యత్తులో రేషన్ దుకాణాల ద్వారా గోధుమలూ అందజేస్తాం. డీలర్ల వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునికీకరిస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 29,797 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రజల అవసరాల దృష్ట్యా వీటి సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సబ్ డిపోల ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేస్తున్నాం" అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# భారత్-అమెరికా మధ్య ట్రంప్ పెట్టిన మరో చిచ్చు..

38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.

**భారత్ ప్రాధాన్యం తగ్గించినట్లా..?**

గోర్ నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకుతీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు. అమెరికా అనుసరించే పాక్-అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు.

వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని పొలిటికో పత్రిక పేర్కొంది. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

**నాడు ఒబామా ప్రయత్నాన్ని వ్యతిరేకించిన భారత్..**

2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు.

**ట్రంప్-మస్క్ వివాదాన్ని ఎగదోసి..**

శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

**అమెరికాలో లాబీయింగ్‌కు భారత్ ముమ్మర యత్నాలు..!**

ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్(%ıదీఖిరిబి%)కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు.

# కూటమి ప్రభుత్వంపై విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుంది: మంత్రి గొట్టిపాటి

గుర్తు చేశారు. అనంతరం మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు. జగన్ కారణంగా దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందని దుయ్యబట్టారు. అమరావతిపై అక్కసుతో 5 ఏళ్లు రాజధాని అభివృద్ధి చేయకపోగా విధ్వంసం చేశారని మండిపడ్డారు. అదే ద్వేషంతో ఇప్పుడు అసత్యాలతో విషప్రచారం మొదలుపెట్టారని తెలిపారు.

# పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలపై దృష్టిసారించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగష్టు 25)

పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారంపై సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో త్వరితగతిన పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, పార్థసారధి, కుమార్, జాన్సన్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రీవెన్స్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం పై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆడిట్ టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆడిట్‌లో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. పరిష్కారంలో భాగంగా సరైన ఎండార్స్మెంట్ ఇచ్చారా లేదా ఆడిట్ టీం పరిశీలన చేయడం జరుగుతుందని, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్నందున అర్జీదారులతో అధికారులు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. ఆర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో పరిష్కరించేలా అధికారులు శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను ఈపిటిఎస్ వెబ్ సైట్ లో ప్రతి రోజు అప్ లోడ్ చేయాలని, ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.






షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం


# అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం
విద్యుత్ శాఖ మంత్రి గొట్టపాటి రవికుమార్
ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం
జిల్లా మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి
సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం
మార్కాపురం ఎమ్మెల్యే కందుల









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 25)

కుటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టపాటి రవికుమార్ పేర్కొన్నారు. మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మాలపాటి వెంకట్‌రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం మార్కాపురం మార్కెట్ యార్డ్ మైదానంలో సోమవారం రాత్రి అట్టాసంగా నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపెట్ట వేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలలో ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లె సేవలు అభివృద్ధితో కలకలాడుతున్నాయని తెలిపారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీతో జన సంద్రోహంతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయ్ కుమార్, ఎంఎం కొండయ్య యాదవ్, టీడీపీ ఇన్‌ఛార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జనసేన మార్కాపురం ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇన్‌ఛార్జి పివి కృష్ణారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. బ్యాంక్రీ పొగాకు కొనుగోలు ప్రక్రియను చేపట్టి పేద రైతుల ప్రయోజనాలు కాపాడుకుందాం అన్నారు. అదనపు పంటకు చెస్ విధించకుండా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడమని తెలిపారు. అలాగే మార్కాపురం జిల్లా కేంద్రంగా త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు ఇవ్వటంలో తన పాత్ర కూడా ఉండటం సంతోషంగా ఉందన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ త్వరలో మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామన్నారు. ఏఎంసి నూతన పాలకవర్గానికి తాను అన్ని విధాలుగా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రైతులకు వెన్నుదన్నుగా ఉండేలా వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేసే చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. పశ్చిమ ప్రకాశం చిరకాల వాంఛ అయినటువంటి మార్కాపురం జిల్లా కేంద్రాన్ని ఈ సంవత్సరం డిసెంబర్‌లోగా ప్రకటించి ఈ ప్రాంతానికి అంకితం చేస్తానని తెలిపారు. రాబోయే రోజులలో శ్రీ పులసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ అమలు చేసి మూడు జిల్లాలకు సాగునీరు అందించే లక్ష్యం ఈ కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ ప్రాంతానికి రావలసిన పరిశ్రమలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. తొలుత ఆయన ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, బోర్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 4 వేలకు పెంచి మాట నిలుపుకున్న ప్రభుత్వం తమ ప్రభుత్వం అన్నీ గుర్తు చేశారు.

ప్రజల సమక్షంలో ప్రమాణస్వీకారం

మార్కాపురం ఏఎంసి చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి , వైస్ చైర్మన్ గా దొండపాటి వెంకటేశ్వర్లు మరో 13 మంది సభ్యులు సభకు హాజరైన ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఏఎంసి సెక్రెటరీ అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. డైరెక్టర్లుగా పసుపులేటి దేవప్రసాదరావు, కాటమల చెన్నమ్మ, పాతాళ వతు భీమా నాయక్, వట్టి రవణమ్మ, తానుగుండాల రామసుబ్బులు, శాతరాజు పల్లి వెంకట ప్రవీణ్, రాచకొండ భారతి, దుగ్యంపుడి వెంకటరమణమ్మ, షేక్ మస్తాన్ బాబు, పూజ లక్ష్మి, పేరుమాల్ల హరీష్ బాబు, తడికమల్ల భాస్కరరావు, ప్రమాణం చేశారు. మార్కాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి నలుమూల పెద్ద ఎత్తున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో సభ నిండిపోయింది. (తరువాయి 4లో...)

# కసాయి తండ్రి కటకటాలపాలు

మానవత్వం గెలిచింది..
పసికందు రక్షితమైంది
ఒంగోలులో తండ్రి క్రూరత్వం....
ఐదురోజుల పాపను అమ్మబోయిన ఘటన
సామాజిక కార్యకర్తల అప్రమత్తత
పోలీసుల చర్యతో శిశువు ప్రాణం కాపాడబడింది

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 25)

ఒంగోలు నగరంలో ఒక హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది. మద్యానికి బానిసైన తండ్రి, పుట్టి ఐదురోజులే అయిన తన పాపను డబ్బు కోసం అమ్మేస్తానని తెగబడ్డాడు. మానవత్వాన్ని తలదన్నే ఈ క్రూరచర్యను సామాజిక కార్యకర్తలు, పోలీసులు సమయానికి అడ్డుకోవడంతో అమాయక శిశువు ప్రాణం రక్షితమైంది.

పుట్టుకతోనే అమ్మకాల ముప్పు : పొదిలి ప్రాంతానికి చెందిన మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ మహిళ, పది రోజుల క్రితం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చేరింది. ఆగస్టు 21న ఆమె పాపకు జన్మనిచ్చింది. ఇప్పటికే ఆ దంపతులకు ఆరు సంవత్సరాల కుమార్తె ఉంది. భర్త సంతోష్‌కు ఇది మూడో వివాహం. కానీ మద్యం మత్తులో మునిగిపోయిన అతడు “ఈ పిల్లను నేను పెంచను. ఎవరికైనా అమ్మేస్తాను, లేకపోతే పారేస్తాను” అని చెప్పడం ప్రారంభించాడు.

నా పాపను కొంటారా ? – తండ్రి కరత్వం : తండ్రి సంతోష్, ప్రతిరోజూ రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో తిరుగుతూ “నా పాపను కొంటారా?” అంటూ ఎదుటివారిని అడుగుతున్నాడు. ఐదురోజుల పసిపాపను అమ్మాలన్న ఆలోచనతో కసాయిగా మారిన తండ్రి చర్యలు చుట్టుపక్కల వారిని కుదిపేశాయి.

అప్రమత్తమైన సామాజిక కార్యకర్తలు : ఈ విషయం ఆసుపత్రిలో పనిచేస్తున్న ఐసిటిసి కౌన్సిలర్ బి ఇందిరావాణి దృష్టికి వెళ్లింది. వెంటనే ఆమె ఒంగోలు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి సాగర్‌కు విషయాన్ని తెలియజేశారు. బివి సాగర్ జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్‌తో కలిసి రెండు రోజుల పాటు సంతోష్ ప్రవర్తనను రహస్యంగా గమనించారు. చివరికి సంతోష్ స్వయంగా “ఈ పాపను కొంత డబ్బుకి అమ్మేస్తాను” అని ఒప్పుకున్నాడు.

పోలీసుల వలలో సంతోష్ : విషయం వెంటనే ఒంగోలు వన్‌టౌన్ సిఐ వై నాగరాజుకి తెలియజేయగా, ఆయన సిబ్బందితో కలిసి దాడి చేసి సంతోష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు.

తల్లి, ఇద్దరు పిల్లలకు రక్షణ : పాప తల్లిని, మరో ఆరు సంవత్సరాల బాలికను వైద్యుల సహకారంతో సఖి సెంటర్ కి తరలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారికి భద్రతతో పాటు వైద్య మరియు సామాజిక సంరక్షణ కల్పించనున్నారు.

మానవత్వం నిలిచింది : ఒక వైపు తండ్రి క్రూరత్వం, మరోవైపు సామాజిక కార్యకర్తల అప్రమత్తత – ఈ విభిన్న దృశ్యాలు మన సమాజంలోని వెలుగు – చీకట్లు. పుట్టుకతోనే అమ్మకానికి గురయ్యే పరిస్థితిలో ఉన్న పాప ప్రాణం చివరికి మానవత్వంతో కాపాడబడింది. సమాజంలో మంచి మనుషులు ఉన్నంత వరకూ అమాయకుల జీవితం రక్షితమేనని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

# ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ప్రతి విద్యార్ధి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేసి సమాజంలో ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా విద్యార్థులకు సూచించారు. సోమవారం ఉదయం ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం-2, 3 కు సంబంధించి విద్యార్ధులను జేడి శీలం పరివర్తన భవనంలోకి షిఫ్ట్ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా ప్రారభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం - 2, 3కు సంబంధించి రూ.5 కోట్ల 12 లక్షల రూపాయల డిఎంఎఫ్ నిధులతో అదనపు గదుల నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో విద్యార్ధులకు అసౌకర్యం కలగకుండా విద్యార్ధులను ఈ రోజు జేడి శీలం పరివర్తన భవనంలోకి షిఫ్ట్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేద విద్యార్ధుల భవిష్యత్ ను దృష్టిలో వుంచుకొని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 38 వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మరమత్తు పనులు చేపట్టుటకు 13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే డిఎంఎఫ్ నిధుల నుండి కూడా 19 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత మరమత్తు పనులు ముమ్మరంగా జరుగుచున్నవన్నారు. జిల్లా లో బాల్య వివాహాలను నివారించడానికి పేద విద్యార్ధులు చదువుపై శ్రద్ధ పెట్టేలా సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి పాజిటివ్ దృక్పథంతో మానసిక స్థైర్యంతో ముందుకు పోయినప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. చదువుతో పాటు (తరువాయి 4లో...)

# ఎరువుల అక్రమ నిల్వల గోడౌన్ సీజ్

రూ.20.43 లక్షల విలువ గల
1704 బస్తాల ఎరువులు స్వాధీనం
లక్ష్మీ ట్రేడర్స్ యజమాని పై 6ఏ కేసు నమోదు
విజిలెన్స్ తనిఖీల్లో అనధికార గోడౌన్ గుట్టురట్టు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 25)

కృత్రిమ ఎరువులు కొరత సృష్టించేందకు కొందరు వ్యాపారులు ఎరువులను అనుమతి లేని గోడౌన్‌లో అక్రమ నిల్వలు చేస్తున్నారు. రైతుల అవసరాలను సొమ్ముచేసుకోవాలనే దురాశతో (తరువాయి 4లో...)

# వినాయక చవితి మండపాలకు ఉచిత విద్యుత్

మండపాల ఉచిత విద్యుత్ కు రూ.25 కోట్లు కేటాయింపు
విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

వినాయక చవితి ఉత్సవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్టు తెలిపారు. మొత్తం 15 వేల ఉత్సవ (తరువాయి 4లో...)

## సొసైటీ బ్యాంకు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కేతం శ్రీను

### శుభాకాంక్షలు తెలిపిన మండల టీడీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 25) గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆశీస్సులతో సోమవారం కంభం సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ గా ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కేతం శ్రీనివాసులు భాధ్యతలు చేపట్టారు. కేతం శ్రీనివాసులు ఎన్నో సంవత్సరాలనుండి టీడీపీ సీనియర్ నాయకులుగా ఉంటూ నిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సీనియర్ నాయకులుగా గుర్తింపు తెచ్చుకున్నారు.కంభం సొసైటీ బ్యాంకు ఛైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన కేతం శ్రీనివాసులును కంభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు మరియు టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు కేతం శ్రీనివాసులుని శు భాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేతం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనకి ఈ భాద్యతను అప్పగించినందుకు గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కీ ధన్యవాదములు తెలుపుకుంటున్నానని, నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీకి మంచిపేరు తీసుకొని వస్తానని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి కోటా కింద ఎంబిబిఎస్ సీటు సాధించిన కంభం విద్యార్థిని



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 25) కంభం పట్టణానికి చెందిన విద్యార్థిని షేక్. ఆఫ్రిన్ మెడికల్ కాలేజీలో బీసీ కోటా కింద సీటు సాధించి సత్తా చాటింది. కంభం పట్టణంలోని షేక్. అమీర్ బాషా, షేక్. నసీమా కుమార్తె షేక్. ఆఫ్రిన్ తల్లితండ్రులు కష్టపడి చదివించి తన కుమార్తె ఎప్పటికైనా డాక్టర్ అవ్వాలన్న కోరికను ఆఫ్రిన్ నెరవేర్చింది. శ్రీకాకుళం లోని రిమ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో బీసీ కోటా కింద సీటు సాధించింది. ఎలాగైనా కష్టపడి చదివి చదివి డాక్టర్ అవ్వాలన్న అమ్మా నాన్నల కోరికను తీరుస్తానని తన లక్ష్యం కూడా అదేనని లక్షానికి తగ్గట్టుగా ఎంబీబీఎస్ సీటు రావడం సంతోషంగా ఉందని తప్పకుండా ఎంబీబీఎస్ పూర్తిచేసి డాక్టర్ అవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది.

## వినాయక చవితి మండపాలకు ఉచిత విద్యుత్

మండపాలకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.25 కోట్లు కేటాయించిందని వివరించారు. ప్రజల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒంగోలులో సోమవారం పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనసేన నేత షేక్ రియాజ్‌తో సమావేశమై అభినందించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనపై మంత్రి రవి కుమార్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, అరకొర సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్యపెట్టాలని మాత్రమే ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో సంపద సృష్టి పూర్తిగా సున్నా కాగా, కూటమి ప్రభుత్వం మాత్రం సంపద సృష్టించి తద్వారా సంక్షేమాన్ని అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చూపిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం వాస్తవానికి దగ్గరగా, ఆచరణ సాధ్యమైన హామీలను మాత్రమే ప్రజలకు ఇచ్చి వాటిని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. పింఛన్ల విషయంలోనూ కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన చర్యలు చేపట్టిందని మంత్రి గొట్టిపాటి రవి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఇటీవల 1.10 లక్షల మందికి కొత్తగా స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అయితే కొందరు అర్హత లేని వారికి కూడా పింఛన్లు అందుతున్నాయన్న ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అయితే దానిని వక్రీకరించి వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆరోపించారు. "అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం" అని మంత్రి రవి కుమార్ స్పష్టం చేశారు.

# అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట











మహిళలు అధిక సంఖ్యలో సభకుహాజరు కావడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కందుల రామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, మండల కన్వీనర్ కాకర్ల శ్రీను యాదవ్, సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ రామాంజిరెడ్డి, నాసర్ రెడ్డి, కౌన్సిలర్లు నాలుగు కొండయ్య యాదవ్, నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

















# ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు కృషి చేయాలి





ఇతర వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఇతరులకు ఆదర్శకులుగా ఉన్నతి శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సాంఘిక సంక్షేమశాఖ డిడి లక్ష్మా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి జిల్లా వాసులైనందున, వారు, జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి వసతి గృహాల్లో మరమత్తు పనులకు 19 కోట్ల 62 లక్షల రూపాయల డిఎంఎఫ్ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇందులో ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం -1 కు 6.15 కోట్లు, ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం -2,3 లకు రూ.5.12 కోట్లు, ఎస్ఎస్ పాడు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహానికి రూ.2 కోట్లు, చీమకుర్తిలోని బాలికల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహానికి రూ.2 కోట్లు, ఒంగోలులోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహానికి రూ.3 కోట్లు, పివిఆర్ హై స్కూల్ లోని అదనపు గదుల నిర్మాణానికి రూ.75 లక్షలు, పరివర్తన భవన్ మరమత్తు పనులకు రూ.60 లక్షలతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెనకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసించేవారు పేద, మధ్యతరగతి నుండి వచ్చిన వారేనని, విద్య ఒక్కటే అభివృద్ధి కి సోపానం అని అన్నారు. చదువు ద్వారా మాత్రమే మనం మంచి పొజిషన్ కు వెల్లగలమన్నారు. పేదరికం గాని, ఇంట్లో సమస్యలను గాని అన్నింటికీ పరిష్కారం చదువు ఒక్కటేనని, ప్రతి విద్యార్థి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల అక్రమ నిల్వల గోడౌన్ సీజ్



అనుమతులు లేని గోడౌన్లలో ఎరువులు స్టాకు చేస్తున్నారు. అందులో భాగంగా విజిలెన్స్ డీజి ఆదేశాల మేరకు పక్కా సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు సోమవారం పట్టణంలోని విశ్వనాథపురంలో నాలుగు షాపులలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. అందులో శ్రీలక్ష్మి ట్రేడర్స్‌కు సంబంధించిన వెంకయ్య స్వామి గుడి ఎదురుగా ఉన్న అనుమతి లేని గోడౌన్లో 20 వివిధ రకాలైన ఎరువులు 1704 బస్తాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారుగా రూ.20.43 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా ఎరువులు నిల్వలు చేసేవారి పై తక్షణ చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్మెంట్ సీఐ రవిబాబు తెలిపారు. గత వైసీపి ప్రభుత్వ హయాంలో కూడా అక్రమ నిల్వలు దాచిపెట్టగా అప్పట్లో అధికార పార్టీ నేతల ఒత్తిడితో దాడి చేసేందకు వచ్చిన అధికారులు వెనక్కుతగ్గినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో ఆర్టీసి డిపో ఎదరుగా ఉన్న లక్ష్మీ ట్రేడర్స్ వద్దకు అధికారులు చేరుకున్నారు. ముందస్త సమాచారం తెలుసుకున్న షాపు యజమాని రాజశేఖర్‌రెడ్డి దుకాణానికి తాళం వేసి ఉండటం గమనించారు. అధికారులు ఫోన్లో సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో ఒక దశలో తహసీల్దార్, ఎస్ఐల సమక్షంలో తాళాలు పగులగొట్టేందుకు వారికి సమాచారం కూడా ఇచ్చారు. ఘటనా స్థలానికి ఏ ఎస్ఐ నరసింహారావు, విఆర్వోలు చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న దుకాణ యజమాని గుమస్తాను పంపించి తాళాలు తీయించారు. దుకాణంలో (తరువాయి 4లో...)ఉన్న నిల్వలతో పాటు మరో గోడౌన్‌లో నిల్వ చేసిన 1704 బస్తాల ఎరువులను రికార్డులతో సరి చూశారు. రికార్డులకు ఎరువులుకు తేడా ఉండటంతో గౌడౌన్‌లో దించిన 1704 బస్తాల ఎరువులను అక్రమమైనవిగా గుర్తించి సీజ్ చేశారు. దుకాణ యజమాని రాజశేఖర్‌రెడ్డి పై 6ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయనున్నట్లు సీఐ రవిబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొరత లేదు, ఎరువులు పుష్కలంగా ఉన్నారయని ఇప్పటికే ప్రకటించిందన్నారు. అందుకు విరుద్దంగా దుకాణదారులు ఎవరైన అక్రమ నిల్వలు చేసి కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు







# ప్రజా ఫిర్యాదుల పై వెంటనే విచారణ చేపట్టాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ - పబ్లిక్ గ్రీవెన్స్‌కు 80 ఫిర్యాదులు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు సత్వరం న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, ఎక్కువ భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.

**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....**

తనకు ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి, చిలకలూరిపేటకు చెందిన ఒక వ్యక్తి తన వద్ద నుండి సుమారు 5 లక్షలు రూపాయలు తీసుకొని కొనకమిట్లలో ఒక ప్రైవేట్ ఏజెన్సీ లో సెక్యూరిటీ గార్డ్ గా జాయిన్ అయిన తర్వాత 16 నెలలు పాటు పని చేసిన తర్వాత ఉద్యోగం నుండి తొలగించారు.

ప్రభుత్వ ఉద్యోగమని నమ్మించి మోసం చేశారని తీసుకున్నా డబ్బులు తిరిగి ఇవ్వలేదని బాధితులు ఫిర్యాదు. ఒంగోలు నగేంద్రనగర్ 1వ లైన్‌లో నివాసముండే ఒక వ్యక్తి, తన ఇంటిని మరొక వ్యక్తికి అద్దెకు ఇచ్చాడు. అయితే, అద్దెకు తీసుకున్న వ్యక్తి ఇంటి అద్దె చెల్లించకుండా, ఇల్లు ఖాళీ చేయకుండానే, ఇంటి యజమానిని బెదిరిస్తూ, ఆయన నుండే డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని బాధితుడు ఫిర్యాదు. తన కుటుంబ అవసరాల కోసం, ఒంగోలు రాంనగర్‌కు చెందిన ఇద్దరు మహిళ వద్ద బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నట్లు, కొన్ని అనివార్య కారణాల వల్ల వడ్డీ చెల్లించలేకపోయినట్లు, వారు తన బంగారాన్ని అమ్మేశారని, డబ్బు మొత్తం చెల్లిస్తామని చెప్పినా, ఆ ఇద్దరు మహిళలు, వారి కుటుంబ సభ్యులు తనపై దౌర్జన్యం చేశారని బాధితురాలు ఫిర్యాదు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్సో కేసు జాప్యంపై కలెక్టర్ గ్రీవెన్సులో బీసీ నేతల ఫిర్యాదు

### హాజరత్తయ్య పై ఒకటి రెండు రోజుల్లో కేసు పెడతామన్న డీఈఓ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

విద్యార్థినిని లైంగికంగా వేధించిన ఊళ్ళపాలెం జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హాజరత్తయ్యపై ఒకటి రెండు రోజుల్లో పోలీసులకు ఫిర్యాదు చేస్తామని డీఈఓ కిరణ్ కుమార్ తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ హాజరతయ్యను కేవలం సస్పెండ్ మాత్రమే చేశారని, సింగరాయకొండ ఎస్సై ఫోక్సో కంప్లైంట్ తీసుకోలేదని, హాజరత్తయ్యను అరెస్టు చేయించాలని బీసీ నాయకులు పొటికలపూడి జయరాం, బంక చిరంజీవిలు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ కు వచ్చారు. ముందుగా డీఈఓ కిరణ్ కుమారును కలిసి, హాజరత్తయ్యపై పోక్సో కేసు నమోదు, అరెస్టు గురించి మాట్లాడారు. పని ఒత్తిడిలో ఉన్నామని, సమయం కుదిరినపుడు కంప్లైంట్ చేయిస్తానని డీఈఓ హామీ ఇచ్చారు. ఆ మాటేదో, తన ఫిర్యాదుపై ఆఫీసర్ రిమార్క్స్ కాలంలో మీ మాటగా రాయాలని జయరామ్ అన్నారు. హాజరత్తయ్యపై చర్యలు తీసుకునేందుకు జరుగుతున్న కాలయాపనను ప్రజలు ప్రత్యేకించి ఉపాధ్యాయులు గమనిస్తున్నారన్నారు. ముహూర్తం చూసుకుని కేసు పెట్టడానికి హాజరత్తయ్యేమీ కొత్త పెళ్ళి కొడుకు కాదన్నారు. గతంలో సుబ్బారావు డీఈఓగా ఉన్నప్పుడు, తెల్లపాడు హైస్కూల్లో ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారే గాని, వారిపై పోక్సో కేసు పెట్టలేదన్నారు. విద్యార్థినులను వేధించిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా చెప్తున్నారని బంక చిరంజీవి డీఈఓకు గుర్తు చేశారు. దీంతో డీఈఓ కిరణ్ కుమార్ బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించిన ఫ్రీ ఆడిట్ ఫారం , రిమార్క్స్ కాలంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హాజరత్తయ్యపై ఒకటి రెండు రోజుల్లో పోలీసులకు ఫిర్యాదు చేయిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ తమీం అన్సారియా గ్రీవెన్స్ నుంచి వెళ్ళిపోవడంతో జయరామ్, చిరంజీవిలు మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ పార్థసారధికి తమ ఫిర్యాదుతో పాటు డీఈఓ ఎండార్స్మెంట్ ఇచ్చారు.

## నేత్రదాన పక్షోత్సవాలను జయప్రదం చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ఈ నెల ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ నెల 8 వ తేదీవరకు జరుగు నేత్రదానం పక్షోత్సావాలను జయప్రదం చేయాల్సిందిగా సోమవారం జరిగిన 40 వ జాతీయ పక్షోత్సావాల కరపత్రాల విడుదల సందర్భంగా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేత్రదానం చేయండి ఇద్దరు అందులకు చూపును ప్రసాదించింది అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపినారు నేత్రదానములో పాటించవలసిన వివరములను ప్రజలకు తెలియాలని తెలిపినారు. మరణాంతరం ఆరు నుంచి 8 గంటలలోగా నేత్రములను స్వీకరించడం జరుగుతుంది అని తెలిపారు. నేత్రదానం ప్రవిత్రమైన భాద్యతగా పరిగణించవలెనన్నారు. కార్నియల్ (కంటె సల్లగుడ్డు పైన పారదర్శకంగా ఉండే పొర్) అంధత్వం అంటే ఏమిటి? కంటిపాప పైన అద్దంలాగా ఉండే పొరని 'కార్నియా' అంటారు. వ్యాధి లేదా గాయం వంటి ఏ కారణం చేతనైనా కారియా స్వచ్ఛత పాడైపోయినట్లయితే, కంటిచూపు ఆశ్చర్యం కలిగించేంతగా తగ్గిపోవడం లేదా పూర్తిగా పోవడం జరుగుతుంది.

**కార్నియల్ దృష్టిహీనతకి ముఖ్య కారణాలు :**

దెబ్బ లేదా గాయం కావడం, పోషకాహార లోపం, అంటువ్యాధి సంభవించటం . రసాయనక చర్యలు వల్ల జరుగు ప్రమాదాలు, వంశపారంపర్యం వలన, ఆపరేషన్ తరువాత కాంప్లికేషన్స్ లేదా ఇన్ఫెక్షన్ వలన అదృష్ట వశాత్తు, పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స చేయడం ద్వారా తిరిగి పొందవచ్చును. దీనికి గాను దానం చేయబడిన నేత్రం ద్వారా కార్నియా మార్పిడి చేయబడుతుందన్నారు. మీరు నేత్రదానానికి సంబంధించి మద్దతు ఇవ్వవచ్చును. నేత్రదానాన్ని మీ కుటుంబవు సంప్రదాయంగా చేసుకోండి. మీకు అత్యంత ప్రేమ పాత్రులైన వారి కళ్లను దానం చేయండి. వీటిని దానం చేయడానికి వయసుకి సంబంధించి ఎటువంటి పరిమితులు లేవు. ఈ "నేత్రదానం" ఉద్యమంలో పాల్గొనండి. మా "దృష్టి సందేశ దాత" అవ్వండి దురదృష్టవశాత్తు, మీకు చాలా దగ్గర వ్యక్తి, లేదా పరిచయస్థులు ఎవరైన మరణిస్తే, వెంటనే అతి దగ్గరలోని కంటి బ్యాంక్ ' కి ఫోన్ చేయండి మీ దగ్గర బంధువులను లేదా మిత్రులను నేత్రదానం చేయునట్లు ఒప్పించండి చుట్టు ప్రక్కల ఎవరైనా వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి కుటుంబ సభ్యులను నేత్రదానం చేయునట్లు ప్రోత్సహించండి. నేత్రదానం గురించి, ప్రతి వీధిలో, ప్రతి ఊరిలో, ప్రతి సమాజ సంక్షేమ సమితిలో అన్ని విధాలా ప్రచారం చేయండి. మీరు దీని గురించి ప్రజలకు చెప్పడం వల్ల ఈ ఉద్యమానికి మద్దతు లభిస్తుంది. కంటి బ్యాంక్ యొక్క మిత్రులు అవ్వండి, తరచు కంటి బ్యాంక్ కార్యకలాపాలలో పాల్గొనండి. నేత్రదానం పక్షోత్సవాల (25 ఆగష్టు నుండి 8 సెప్టెంబర్) నిర్వహణలో సహకరించండి. కంటికి కన్ను మీ సంకల్పం కావాలి నేత్రదానం మనందరికి ఆదర్శం ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, బ్లైండ్ కంట్రోల్ అధికారి డాక్టర్ నళిని, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోకి పల్టీలు కొట్టిన కారు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 25)

కంభం చెరువులోకి ఓ కారు పల్టీలు కొట్టింది. సరదా కోసం చెరువు కట్టకు వచ్చిన యువకులు ఫోటోలు తీసుకుంటున్న క్రమంలో పొరపాటున కారు చెరువులోని చిన్న కంభం తూము వద్ద రివర్స్ లో వెళ్ళింది. దీంతో కారులో ఉన్న యువకుడు కారులో నుంచి కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. కారు హైదరాబాద్‌కు సంబంధించిందని, ఓ ఫంక్షన్ వచ్చిన నిమిత్తం కంభం వచ్చి చెరువును దర్శించినడానికి వచ్చారని బంధువులు చెప్పారు. కారు పూర్తిగా దెబ్బతిన్నట్లు సమాచారం. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. క్రేన్ సహాయంతో కారును బయటకు తీయడానికి ప్రయత్నాలు చేశారు.

## గణేష్ ఉత్సవాలు సందర్భంగా పోలీసు వారి సూచనలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 25)

మండలంలోని గ్రామాలలో పట్టణంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా అనేక గణేష్ మండపాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మండపాలకు పోలీస్‌శాఖ వారి అనుమతి తప్పనిసరిగా అవసరమని ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ తెలియజేశారు. ఈ పండుగలు శాంతి, భద్రత, సామరస్యంతో జరగాలని పోలీసు శాఖ ఆకాంక్షిస్తోందన్నారు.

**తప్పనిసరిగా పాటించవలసిన సూచనలు :** మండపాల కోసం పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరి. రాత్రి 10 గంటల తరువాత మైక్ వినియోగం నిషేధం. ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా మండపాల ఏర్పాటు చేసుకోవలెను. మద్యం సేవించి పండుగల్లో పాల్గొనరాదు. అశాంతి కలిగించే నినాదాలు, పాటలు నిషేధం. నిమజ్జనం సమయంలో పోలీసులు సూచించిన మార్గాలనే వినియోగించాలి. మండపాలలో సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వంటి భద్రతా చర్యలు చేపట్టాలి అలాగే రాత్రి సమయంలో విగ్రహం వద్ద మండప కమిటీకి సంబంధించిన వారెవరైనా తప్పకుండా బస చేయాలి ఇవి ఏర్పాటు చేసుకోని మండపాలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వబడదు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. మండప కమిటీ సభ్యులు పోలీస్ యాప్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ అనుమతి పొందాలి. విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండాలి, లూజ్ వైర్లు వాడరాదు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు భద్రతగా పాల్గొనేలా చూడాలి. నిమజ్జనం సమయంలో వాహనాలను అడ్డదిడ్డంగా నిలపకూడదు. పార్కింగ్ ప్రత్యేక ప్రదేశాల్లోనే చేయాలి. ర్యాలీలు నిర్వహించాలంటే ముందుగానే పోలీసులకు తెలియజేసి, సూచించిన మార్గంలోనే జరపాలి. ప్లాస్టిక్, గాజు సీసాలు వాడరాదు. పర్యావరణహిత



మట్టి విగ్రహాలు వాడాలి. దీపాలు, ధూపాలు జాగ్రత్తగా ఉంచాలి. అగ్ని ప్రమాదం జరగకుండా చూడాలి. మత సామరస్యాన్ని కాపాడాలి. ఇతర మతాల భావాలను గౌరవించాలి. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, గందరగోళ పోస్టులు పెట్టరాదు. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. విద్యార్థులు, యువత ఆరోగ్యకరమైన సాంస్కృతిక, భక్తి కార్యక్రమాలు మాత్రమే చేయాలి. మండపాలలో తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు ఉండాలి. ప్రతి ఒక్కరూ "శాంతి,భద్రత, సామరస్యమే మన ఉత్సవం" అనే భావంతో సహకరించాలి. ప్రజలందరూ పోలీసులు ఇచ్చిన సూచనలు పాటించి, గణేష్ పండుగను భక్తి పరవశంతో, శాంతియుతంగా జరుపుకోవాలని ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ 9121102205, కందుకూరు ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ భాష 9121102202, సబ్ డివిజన్ ఆఫీసర్ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం 9121102201 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి టి వేంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

ప్రకాశం జిల్లా మలేరియా ఆఫీస్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని మెగా ఆరోగ్య కార్యకర్తలను సమాంవేశపరచి సరికొత్త దిశా నిర్ధేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి టి. వేంకటేశ్వర్లు , జిల్లా ఉప ఆరోగ్య శాకాధికారిణి టి వాణిశ్రీ పాల్గొని అంటూ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు, నీటి ద్వారా సంక్రమించు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. జిల్లా మలేరియా అధికారి యెన్. మధుసూధనరావు ఈ దిశా నిర్ధేశించడము లో భాగముగా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గునియా, బోధకాలు, మెదడువాపు వ్యాధులు ప్రభల కుండా ముందు జాగ్రత్త చర్యలు ఐన ఫ్రైడే డ్రై డే నుంచి లార్వా నిర్మూలన గురించి సంపూర్ణ స్థాయిలో అవగాహనా కల్పించారు. అసిస్టెంట్ ప్రొఫిసర్, ఎస్‌పి ఏంశాఖ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఒంగోలు, ఎం ప్రదీప్ కుమార్ సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. జిల్లా అంధత్వ నివారణాధికారిణి డి నళిని నేత్ర దానము యొక్క ప్రాముఖ్యత మీద ప్రజలలో అవగాహన ఏ విధముగా కల్పించ వలె నో వివరించారు. కంటి కి సంబంధించిన ఋగ్మతులు ప్రాధమిక స్థాయి లోనే గుర్తించి వెంటనే తగు చికిత్స తీసుకొంటామన్నారు. కంటి సమస్యల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని తెలిపారు. జిల్లా అంటూ వ్యాధుల నివారణాధికారి జాన్ విక్టర్ బాబు మాట్లాడుతూ అంటూ వ్యాధుల నివారణ మీద తీసుకొనవలసిన చర్యలు మీద ప్రజలలో అవగాహన ఏ విధముగా కల్పించాలో వివరించారు. ఈ కార్యక్రమానికి పై అధికారులతో పాటు సహాయ మలేరియా అధికారి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్స్, సూపర్ వైజర్స్, జిల్లాలోని మగ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాల లక్ష్యంగా పాఠశాలల సమగ్ర పరిశీలన



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 25)

పాఠశాల విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని జిల్లా పర్యవేక్షణ బృందం సభ్యులు, డైట్ అధ్యాపకులు ఆర్ జగన్నాథరావు, ఎంఈవో 2 శ్రీనివాసులు మండలంలోని రావిపాడు ఆదర్శ ప్రాథమిక పాఠశాల, టిఎస్ రావిపాడు ఫౌండేషనల్ స్కూల్, హజరత్ గూడెం జడ్పీ ఉన్నత పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు,విద్యార్థుల సంఖ్య,హాజరు, విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు, బోధనోపకరణాల వినియోగం, ఉపాధ్యాయుల చొరవ, డిజిటల్ బోర్డులు, ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ కార్యక్రమాలు, టీచర్ హ్యాండ్ బుక్,మూల్యాంకన పుస్తకాలు, విలువల విద్య, సిలబస్ తదితర అకడమిక్ అంశాలను సమగ్ర పరిశీలన చేశారు. సిఆర్ రావిపాడు మోడల్ స్కూల్లో బోధన, నిర్వహణ పై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు కొసనా నాగేశ్వరరావు, కొండల్‌రావు బోధనా శైలిని ప్రత్యేకంగా ప్రశంసించారు. పచ్చని చెట్లు, పరిశుభ్ర వాతావరణంతో పాఠశాలలు విద్యతో పాటు ఆనందం, ఆహ్లాదాలను పంచుతున్నాయని కితాబిచ్చారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనాలను పరిశీలించి, రుచి చూశారు. ఈ సందర్భంగా పరిశీలకులు జగన్నాధరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాద్యాయులు నిరంతర కృషి చేయాలనీ, విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ షబ్బీర్, పి.శ్రీనివాసులు, సిహెచ్.వి.నారాయణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి ఎన్నికల కమిషన్




## ఓట్ల దొంగ! సీట్లు దొంగ! గద్దె దిగు
## ఒంగోలు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ
## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మహ్మద్ షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, బిజెపి, ఎన్నికల కమిషన్ అపహాస్యం చేస్తున్నారనీ, ప్రజల ఓట్లను, నాయకుల సీట్లను చోరీ చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒంగోలులో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓట్ల దొంగ సీట్లు దొంగ గద్దె దిగు నినాదంతో చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బీజేపీని ఎన్నికల కమిషన్ తీవ్రంగా విమర్శించారు. ఒక బీహార్ రాష్ట్రంలోని దాదాపు 65 లక్షల ఓట్లను ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఏకధాటిగా రద్దు చేశారని ఇది అన్యాయం అని ప్రశ్నించిన రాహుల్ గాంధీని దాఖలు చేయాలని లేని పక్షంలో క్షమాపణ చెప్పాలని ఎన్నికల కమిషన్ కోరడం దుర్మార్గమైన చర్యని, బిజెపి నేత ఠాగూర్ దొంగ ఓట్ల గురించి ప్రశ్నిస్తే ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఇది భారత ఎన్నికల కమిషన్ లేక భారతీయ జనతా ఎన్నికల కమిషన అర్థం కావటం




లేదని సైదా తీవ్రంగా విమర్శించారు. అలాగే 130 రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 30 రోజుల జైలు జీవితం గడిపితే ముఖ్యమంత్రి అయినా ప్రధానమంత్రి అయినా తమ పదవులు కోల్పోయే విధంగా పార్లమెంట్లో బిల్లులు ప్రవేశ పెట్టడం సరి కాదని ప్రతిపక్ష నేతలను ప్రజా గళాలను గొంతులు నొక్కటమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓట్ల దొంగ ,సీట్ల దొంగ గద్దె దిగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి, దర్శి, వై.పాలెం, ఎస్ఎన్ పాడు నియోజకవర్గ సమన్వయకర్తలు, పగడాల రంగస్వామి, దేవరపల్లి సుబ్బారెడ్డి, కైపు వెంకటకృష్ణారెడ్డి, పాలపర్తి విజేశ్ రాజ్, పసుమర్తి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, కాకర్లపూడి వేణు రాజు, బొడ్డు సతీష్ ప్రధాన కార్యదర్శులు, ఇరిగినేని వెంకట నరసయ్య, పయనం మధు, షేక్ రవూఫ్, ఎం. జాకబ్ ,కే.ఎన్. ప్రసాద్, సుధీర్ వర్మ, ఉంగరాల శీను, షేక్ మహబూబ్ అలీ, కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ శివా అర్జున్, మహేష్, ఈమని కోటేశ్వరరావు, షేక్ హుస్సేన్, వీరబ్రహ్మం, కే కృష్ణ బాబు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ!

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని మిరియాల పాలెం సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ట్రంక్ రోడ్, మస్తాన్ దర్గా, పాత మార్కెట్ మీదుగా బాబుజి కాంప్లెక్స్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు లు పార్టీ జెండాలు చేపుని, నల్ల కండవాలను ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు.

## జిల్లా మొదటి ర్యాంక్ అభ్యర్థిని గాలి లావణ్యకు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 25)
డీఎస్సీ 2025 లో ఎస్జీటీ జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా కనిగిరి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గాలి లావణ్య అభినందన సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ తల్లిదండ్రులను చిన్నతనంలోనే కోల్పోయి అమ్మమ్మ దగ్గర పెరిగిన లావణ్య , చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని రుజువు చేసిన ఆమె కృషిని వక్తలు అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాణించాలని, ఇంకనూ భవిష్యత్తులో అనేక పోటీ పరీక్షలలో మంచి నైపుణ్యం సాధించాలని ఆకాక్షించారు. లావణ్య మాట్లాడుతూ ఇప్పటివరకు తాను ఒంటరి దానిని అనుకున్నానని, ఈ అభినందన కార్యక్రమం చూసిన తర్వాత ఒక పెద్ద కుటుంబంలోకి వచ్చాను అన్న భావన కలిగిందన్నారు. తాను సంపాదించిన విజ్ఞానాన్ని పేద విద్యార్థులకు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి పీవీ శేషయ్య అధ్యక్షత వహించగా వక్తలు కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్ ఏ గఫూర్, ఉపాధ్యాయులు ఏ శివకాశయ్య, ముప్పూరు మాలకొండ రావు, పొట్టేళ్ల మాలకొండయ్య, గోరిగే లక్ష్మీనారాయణ, బొప్పరాజు సుబ్బారావు, పట్నం నరసింహారావు, గాలి భోగేశ్వరరావు, డాక్టర్ నంబుల మాల్యాద్రి ,ప్రజాసంఘాల నాయకులు సి హెచ్ చిన్న కాశయ్య, గౌడ్ , బాబు చింతలపూడి తిరుపాలు, గొరిగే మాలకొండరావు, గాలి ఏడుకొండలు, గాలి నాగేశ్వరరావు, ప్రసాదు, మాధవ, ఈర్ల విజయకుమార్ పాల్గొన్నారు. సిగే కృష్ణారావు వందనం సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

## ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర సతీమణి జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 25)
స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సతీమణి ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ ముక్కు కవిత జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. పామూరు పట్టణ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో యన్. డి.ఏ కూటమి నాయకులు,మహిళ నాయకులు, శ్రేణుల మధ్య! కనిగిరి నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు,తెలుగు మహిళ నాయకులు "కేక్ కటింగ్" కార్యక్రమం పాల్గొన్నారు.అంకాలమ్మ గుడి ప్రాంతంలో టిడిపి బి.సి నాయకుడు పసుపులేటి నారాయణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. తదుపరి పంచాయతీ ఆఫీసులో చెత్త సంపద కేంద్రంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ... పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మెంట నరసింహ ఆధ్వర్యంలో చేయడం జరిగింది.

## ఉడా చైర్మన్ షేక రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన యువ నాయకులు హల్చల్ జహీర్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 25)
ఉడా చైర్మన్‌గా షేక్ రియాజ్ సోమవారం ఒంగోలు నగరంలోని ఏ 1 ఫంక్షన్ హాలులో అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన యువ నాయకులు హల్చల్ జహీర్, జనసేన పార్టీ కార్యకర్తలతో కలిసి నూతనంగా ఎన్నికైన ఉడా చైర్మన్ షేక్ రియాజ్‌ని హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రియాజ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఒంగోలులోని ఏ1 ఫంక్షన్ హాల్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో వారు ఆయనను భారీ పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హల్చల్ జహీర్‌తో పాటు మదార్ వలి, ఉమా మహేశ్, మణికంఠలు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హల్చల్ జహీర్ మాట్లాడుతూ రియాజ్ నాయకత్వంలో ఉడా మరింత అభివృద్ధి, పురోగతిని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు భోజన వసతి

### ఆరోగ్యం కోసం వచ్చిన రోగులకు ఆహార భరోసా
### స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 25)
కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు భోజన వసతి కల్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, డయాలసిస్ పేషెంట్లు, వారి బంధువులు, అనాధలు ఈ వసతి సదుపాయం పొందుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబు మాట్లాడుతూ పేదలకు, బలహీన వర్గాల వారికి భోజన వసతి కల్పించడం తమ ట్రస్ట్ ధ్యేయమన్నారు. మానవతా విలువలను కాపాడుకుంటూ ప్రతి ఒక్కరూ సాటి మానవుల పట్ల జాలి, దయ, కరుణతో సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహహస్తం సభ్యులు మోహన్, శంకర్, మీరామొహిదీన్ తదితరులు పాల్గొని సేవలో భాగమయ్యారు. ప్రజల అవసరాన్ని గుర్తించి స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన ఈ భోజన వసతి కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంది.

## దళితులు రాజ్యాధికారం వైపు వెళ్లకుండా రాజకీయ పార్టీల కుట్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
దళితులు రాజ్యాధికారం వైపు వెళ్లకుండా రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని ఆర్ ఏసిసిఎస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ రత్నాకర్ తెలిపారు. విభజించు పాలించు పేరుతో జరుగుతున్న చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నట్లు వెల్లడించారు. ఒంగోలు వచ్చిన సందర్భంగా ఎంసిఏ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సామాజిక న్యాయం పేరుతో పాలకులు వర్గీకరిస్తున్నారని, రిజర్వేషన్ శాతం పెంచి అందరికీ ఫలాలు అందేలా చూడటం లేదన్నారు. భూములు, సంపద, క్యాబినెట్ లో ఎందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ పేరుతో ఎంగిలి మెతుకులు వేసి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని దళితులంతా పోరాడితే రాజకీయ పార్టీలన్నీ తోకముడుచుకు వెళతాయన్నారు. ఆ దిశగా తాము సమీకరణ చేస్తున్నట్లు రత్నాకర్ వివరించారు. మీడియా సమావేశంలో దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి రవిశంకర్, నాయకులు గొలిమి వినోద్ కుమార్, షేక్ జిలానీ, టి సుబ్బారావు, ఎన్ సూరిబాబు, ఏసుదాసు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 25)
ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 190 వినతులు అందాయని, పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వాటిని జెసిబి లతో కూల్చివేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల,డి ఎల్ డి వో కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. స్వామిత్వ సర్వే పురోగతిపై ఎంపీడీవోలతో ఆయన సమీక్షించారు. ప్రతిరోజు స్వామిత్వ సర్వేపై సమీక్ష నిర్వహిస్తానని, అందుకు అధికారులందరూ నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పనులపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పై వీక్షణ సమావేశం నిర్వహిస్తారని, అందుకు సంబంధించి సంబంధిత అధికారులందరూ నివేదికలతో వీక్షణ సమావేశమునకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో నీడ్ బేస్డ్ సర్వేను 100% పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. తల్లికి వందనం పథకంలో ఈకేవైసీ పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా చర్య తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలో, మండలాలలో, పట్టణాలలో అధిక సంతానంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించి ఆడవారికి మరియు మగవారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొనుటకు ప్రోత్సహించి, ఆపరేషన్లు చేసిన డాక్టర్లకు, ఏఎన్ఎం లకు ప్రోత్సాహక నగదు చెక్కులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు, డి ఎల్ డి వో లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది..

**ఏ రాజకీయ కారణంతో ఉపరాష్ట్రపతిని రాజీనామా చేయించారు**
**ట్రంప్ డైరెక్షన్ లో మోదీ ప్రభుత్వం**
**పౌరుల ఓటు హక్కు భంగం కలిగిస్తున్నారు**
**దేశాన్ని కాపాడాలంటే కమ్యూనిస్టు పార్టీలు బలోపేతం కావాలి**
**మీడియా సమావేశంలో సీపీఐ ప్రధాన కార్యదర్శి రాజా**






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
ఈ దేశం ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లిపోయిందని, అందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానాలే కారణమని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. నేడు దేశం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోందని, ఈ దేశాన్ని కాపాడాలంటే కమ్యూనిస్టు పార్టీలు బలోపేతం కావాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర 28 వ మహాసభలలో రెండో రోజు ముఖ్య వక్తగా హాజరైన రాజా మహాసభ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏ రాజకీయ కారణంతో ఉపరాష్ట్రపతి రాజీనామా చేశారో ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఎందుకు ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ పదవికి ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ నేతగా పోటీలో ఉంచామన్నారు. నేడు దేశ రాజకీయాలు చాలా ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్ళిళ్లిపోతున్నాయని రాజా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు నిలయంగా ఉన్న పార్లమెంట్ లోనే అబద్ధపు మాటలు చెప్పి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని, బ పెహల్గామ్ తీవ్రవాదుల దాడి కూడా రాజకీయం చేస్తున్నారని, ట్రంప్ చెబితేనే యుద్ధం ఆపమని మోదీ చెప్పడం సిగ్గుచేటన్నారు. కశ్మీర్ సమస్యను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పరిష్కరిస్తారా అని ప్రశ్నించారు. ట్రంప్ తో మోదీ చెలిమి దేశానికే ప్రమాదకరమన్నారు. రష్యా, భారత్ ఆర్థిక సంబంధాలు బలంగా ఉన్నాయని అందుకే మోదీని పావుగా ట్రంప్ వాడుకుంటున్నారని చెప్పారు. దేశ ప్రజల సమైక్యతా స్ఫూర్తిని దెబ్బతీసేలా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తున్న దన్నారు. విపక్షాలపై ఈడి, ఐటి పేరుతో దాడి చేసి బెదిరించి తమ గుప్పెట్లో పెట్టుకుంటున్నారని ఇది దేశ రాజకీయాలకు మంచిది కాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా ఉండాలని, దాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తమ గుప్పెట్లో పెట్టుకుని దేశ ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్లో ఓటు హక్కు లేకుండా లక్షలాది మంది ప్రజలను చేస్తున్నారని, ఇదే తరహాలో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్లో అవలంబించేందుకు కేంద్రం కుట్ర చేస్తున్న దన్నారు. సెప్టెంబర్ 1 తేదీన బీహార్ లో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపడతామన్నారు. సుప్రీంకోర్టు కలుగజేసుకొని ఆధార్ కార్డు ద్వారా ఓటు పొందాలని చెప్పినా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. దీనిపై ఇప్పటికే సిపిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా వేసిందని తెలిపారు. ఓటు హక్కు పొందాలంటే ఎంతమందికి బర్త్ సర్టిఫికెట్లు ఉంటాయని ప్రశ్నించారు. సామాన్య ప్రజల ఓటు హక్కును కాలరాసేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ పన్నాగానికి పాల్పడుతోందని ఇప్పుడు ఊరుకుంటే దేశమంతా ఇదే పరిస్థితి చోటు చేసుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపి దేశ చరిత్రలో ఇలాంటి దాడికి పాల్పడుతాయని ఎవరు ఊహించలేదన్నారు. మరోపక్క దేశంలో ఆర్థిక వ్యవస్థ రోజురోజుకు దిగజారి పోతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నాయని అందుకు ఉదాహరణ విశాఖ స్టీల్ ప్లాంట్ అని చెప్పారు. దేశంలో రైతులు, కార్మికులు, యువత పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారని, దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోందని ఆందోళన చెందారు. ఈ దేశాన్ని కాపాడాలంటే కమ్యూనిస్టు పార్టీల బలోపేతం కావాల్సిందేనని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 21 నుండి 25 వరకు చండీఘర్ లో సీపీఐ 25వ జాతీయ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. సీపీఐ 100 ఏళ్ల ఉత్సవాలు జరుపుకుంటోందని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో డిసెంబర్ 26 న భారీ ప్రదర్శన చేపడతామన్నారు. డిసెంబర్ 24, 25 తేదీల్లో విజయవాడలో వివిధ దేశాల ప్రతినిధులతో అంతర్జాతీయ సెమినార్ నిర్వహిస్తామన్నారు. వామపక్షాలు ఐక్య పోరాటాలు చేసి మరింత సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను నక్సలైట్ల పేరిట చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జార?ండ్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో మరణ హోమం చేస్తున్నారని మండిపడ్డారు. తమ పార్టీ పూర్వపు ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీవ్రంగా తనను కలసి వేసిందని, సుధాకర్ రెడ్డి స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఈ మహాసభలు వేదికగా ఈ దేశం లో రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదకర పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ , రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జే వి సత్యనారాయణమూర్తి , అఖిలభారత రైతు కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, ఆహ్వాన సంఘం కార్యదర్శి ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. వినాయక చవితి రోజున రసాయనాలతో కాకుండా మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా అవగాహన కల్పించేలా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను, జ్యూట్ సంచులను సోమవారం ఆమె తన కార్యాలయంలో ఆవిష్కరించారు. తమ శాఖ తరపున చేపడుతున్న కార్యక్రమాలను పర్యావరణ ఇంజనీర్ జి.రాఘవరెడ్డి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి తమ కార్యాలయం వద్ద 4 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. వీటితోపాటు జ్యూట్ సంచులు, కరపత్రాలను కూడా ప్రజలకు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జి.వీరభద్రాచారి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ విషయంలో అర్హత గల లబ్ధిదారులు ఎవరూ కూడా అధైర్యపడవద్దు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 25)
దివ్యాంగుల పెన్షన్ విషయంలో అర్హత గల లబ్ధిదారులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సోమవారం, స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా వికలాంగుల పెన్షన్ పై దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్లను నిజమైన లబ్ధిదారులు కాకుండా అర్హత లేని వారు కూడా పొందుతున్నారనే ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సర్టిఫికెట్లలోని శాతంపై, దివ్యాంగుల స్థితి పై పునః పరిశీలన చేపట్టడమైనదని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో దివ్యాంగులకు పింఛను నిలుపుదల చేయకుండా నిరంతరంగా అందజేయడం జరుగుతుందని, సర్టిఫికెట్ల పునఃపరిశీలనకు ఒక తేదీని కేటాయించి, ఆ తేదీని దివ్యాంగులకు తెలియజేస్తారని ఆయన తెలిపారు. కేటాయించిన తేదీలలో పునః పరిశీలన కేంద్రాలకు వెళ్లి డాక్టర్లచే పరీక్ష చేయించుకోవాలని, పునః పరిశీలనలో అర్హులకు మాత్రమే పెన్షన్ అందజేయడం జరుగుతుందని, అర్హత లేని వారికి పెన్షన్ నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క రైతు ఫసల్ బీమా యోజన నందు బీమా చేయించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 25)
హనుమంతునిపాడు రైతు సేవా కేంద్రం నందు ఉదయం 10 గంటలకు మండలంలోని రైతులతో సహాయ వ్యవసాయ సంచాలకులు జైను లుద్దీన్ కనిగిరి వారు క్రింది విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ పథకం నందు రాని రైతులను గుర్తించి వారికి అందచేయు నట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మినుములు ,కంది, వరి ,పంట వేసిన వారు ఈ నెలాఖరు వరకు బీమా సదుపాయం కలదని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఫసల్ బీమా యోజన నందు విధిగా బీమా చేయించుకోవాలని తెలిపారు. మినుములు ఎక్కువగా సాగు ఉన్నందున మినుములు చిరు సంచులు నాలుగు కేజీలు సంచులు హెచ్ ఎం పాడు మండలమునకు ఎక్కువ మోతాదు కేటాయించినట్లు తెలిపారు. ఈ. పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు .ప్రతి ఒక్కరూ పంట వేసిన తర్వాత చీడ సేదలు గుర్తించి అధికారులకు తెలిపిన తగు చర్యలు తీసుకుంటామని నివారణకు వీలు పడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమం నందు ఎం ఏ ఓవిఓ ఎంఏఓ. రవికుమార్ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి ,గాయం కృష్ణారెడ్డి, కొడాలి రోశయ్య, తాతిరెడ్డి వీర నారాయణరెడ్డి, మురారి నరసయ్య, జి తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి రైతులు పాల్గొన్నారు.








# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

## దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 25)
రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పనిచేస్తుందని రాష్ట్ర మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. సోమవారం చెరుకూరు గ్రామంలో సొసైటీ చైర్మన్ వడ్డే మాల్యాద్రి ప్రమాణస్వీకారం లో ఆయన పాల్గొన్నారు. మాల్యాద్రితోపాటు డైరెక్టర్లు కే మాల్యాద్రి, ఆదయ్యలకు అభినందనలు తెలియజేశారు. సత్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అలాగే చంద్రబాబు నాయుడు అక్కా చెల్లెమ్మలకు స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని అన్నారు. నాగిరెడ్డిపాలెం నుండి చెరుకూరు వరకు రోడ్డు నిర్మాణానికి మంత్రి స్వామితో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే సంఘమేశ్వర ప్రాజెక్టు పూర్తి చేసి గ్రామాల్లో ప్రజలకు త్రాగు సాగునీరు అందేతట్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ముందుగా చెరుకూరు గ్రామస్తులు సత్యాను ర్యాలీగా సొసైటీ కార్యాలయం వరకు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్ , మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, నేలపాటి వెంకటేశ్వర్లు, ఉన్నం శ్రీనివాసరావు, పిల్లి వెంకటనారాయణ, మన్యం రమణయ్య, దాసరి కృష్ణారావు, మల్లికార్జున రావు, పల్లపోతు రమేష్ బాబు, తిరుపతయ్య, రమణారెడ్డి, పల్లపోతు వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.





## సైబర్ క్రైమ్ నేరాల మీద అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఆగస్టు 25)
మండలంలోని ఉప్పుగుండూరు గ్రామం నందు జడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు ఒంగోలు రూరల్ సర్కిల్ పోలీసుల తరఫున సైబర్ క్రైమ్, డ్రగ్స్, ట్రాఫిక్, మహిళలు, బాలికలు మీద జరుగుతున్న నేరాల మీద సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు హైస్కూల్లో గ్రామంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు "గుడ్ టచ్-బ్యాడ్ టచ్, డ్రగ్స్ అవి తీసుకుంటే జరిగే పరిణామాలు, నివారణ, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఒంగోలు రూరల్ సిఐ యన్. శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తానా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగుండూరు గ్రామంలో గల ఆక్స్ఫర్డ్, ఆర్వీవీ, సరస్వతి హై స్కూల్ టీచర్ లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గారు మరియు ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల,ఆక్స్ఫర్డ్ స్కూల్, ఆర్వీవీ స్కూల్, సరస్వతి స్కూల్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థిని-విద్యార్థుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, లిక్కర్ మొదలైన మత్తు పదార్థాలు జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని తెలిపారు. అదేవిధంగా ఈమధ్య జరుగుతున్న వివిధ రకాలైన సైబర్ నేరాలు మీద ప్రసంగించారు. వారికి ఏదైనా సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే 1930 కి ఫోన్ చేయమని తెలియజేయాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ లో ద్విచక్ర వాహనం మీద వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేసినారు. ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలు భారిన పడితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులు కి తెలియజేయాలని చెప్పినారు. అదేవిధంగా పిల్లల మీద అత్యాచారాలు చేస్తే కఠినంగా చర్యలు తీసుకొన బడునని తెలిపారు. చివరగా సైబర్ నేరాలు మీద అవగాహన కలిగిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు.

### రైతులను మోసగించిన ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి రాజీనామా చేయాలి

రైతు ఉద్యమ నాయకుడు,
139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 25)
బలవంతంగా కరేడు రైతుల భూములను ఇండో సోలార్ పరిశ్రమ వారికి వేల ఎకరాలను కట్టబెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే నెల్లూరు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, స్థానిక కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు గాని రైతులతో చర్చించకుండా, రైతులకు అండగా నిలబడకుండా ఏకపక్షంగా ప్రభుత్వ నిర్ణయానికి వత్తాసు పలుకుతూ రైతులను మోసగించిన ఎంపీ, ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని రైతు ఉద్యమ నాయకుడు, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ముఖ్యమైన రైతు ప్రతినిధులతో సమావేశంలో డిమాండ్ చేశారు. గతంలో ఎంపీని కలిసి వినతిపత్రం సమర్పించినా ఈ రోజు వరకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, తమ పదవులు కాపాడుకోవడానికి, వ్యాపారాలను రక్షించుకోవడం కోసంగా ఎంపీ వ్యవహరిస్తున్నారు తప్ప రైతుల మీద ఏమాత్రం ప్రేమ లేదని అర్థం చేసుకున్నామన్నారు. ఇలాంటి రాజకీయ నాయకులను నమ్ముకొని ఓట్లు వేస్తే ప్రజల బాధలు పట్టించుకోకుండా పార్టీ అధినాయకుడు వద్ద రైతుల ఆవేదనను చెప్పకుండా మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బిపిసిఎల్, ఇండో సోలార్ పరిశ్రమలకు వేరే ఎకరాలను కేటాయిస్తున్న సందర్భంగా ఇందులో ఎంపీ వాటా ఎంత అని ప్రశ్నించారు. స్థానిక శాసనసభ్యులు నాగేశ్వరరావు గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయకుండా తమ పార్టీ కార్యకర్తలు కొంత మందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని పార్టీ అధిష్టానానికి తప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారన్నారు. రైతుల ఆవేదన అర్థం చేసుకోకుండా వ్యవహరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని శ్రీనివాసులు సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముఖ్య రైతు నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 30 తేదీ లోపు పోలీసు వారు విధించిన ఆంక్షలు ఎత్తివేయకపోతే శాంతియుతంగా కరేడు నుండి కలెక్టరేట్ వరకు శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించవలసి వస్తుందని, రైతులందరూ సిద్ధం కావాలని రైతులకు పిలుపునిచ్చారు.

# ఘనంగా ముగిసిన సిపిఐ రాష్ట్ర మహాసభలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

**ఉత్సాహ పరిచిన నాయకుల ప్రసంగాలు**
**రెండవ రోజు మహాసభలలో పాల్గొన్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, కార్యదర్శి కె నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**
**మహాసభలలో 67 తీర్మానాలు ఏకగ్రీవం**
**ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలి**
**కార్యకర్తలకు నాయకుల పిలుపు**

సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు సోమవారం రాత్రితో ముగిశాయి. ఒంగోలులోని ఎస్‌జివిఎస్ కళ్యాణ మండపంలోని కామ్రేడ్ పూల సుబ్బయ్య సభా ప్రాంగణంలో ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ప్రారంభించారు. రెండవ రోజు కార్యక్రమాలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డి రాజా మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర స్థితిలో ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనస్మృతిని రాజ్యాంగం స్థానంలో తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఏ రాజకీయ కారణాలతో ఉపరాష్ట్రపతిని తొలగించారో చెప్పాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఓట్లను తొలగించడం ద్వారా తమ ప్రభుత్వాన్ని సుస్థిరపరచుకునేందుకు బిజెపి ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను లొంగదీసుకుని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందన్నారు. బిజెపి మతోన్మాదాన్ని రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ను నెత్తికి ఎక్కించుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలి, బిజెపి బాటలో పాలన సాగిస్తున్నారన్నారు. వామపక్ష పార్టీలు బలపడినప్పుడే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవచ్చని, లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. బలోపేతం కావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ వీలైన అన్నిచోట్ల గెలుపోవటములతో సంబంధం లేకుండా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ మాట్లాడుతూ దేశానికి తీవ్ర నష్టం చేస్తున్న ట్రంప్ పై మోడీ ఎందుకు ఎదురు దాడి చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా బిజెపి దేశంలో పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా దేశ







సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడమే లక్ష్యంగా మోడీ పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలోని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు బిజెపితో జట్టు కట్టి రాష్ట్రానికి ఎన్ని నిధులు రాబట్టారో చెప్పాలని ప్రశ్నించారు. ఏడాది కాలంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మిగిలింది అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలలో అసమ్మతి ఉన్న ప్రతి చోట ఎర్రజెండా అండగా ఉండాలన్నారు. మతోన్మాద మోడీ జపంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు పాలనను గాలికి వదిలి మోడీ జపం చేస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పార్టీ కార్యకర్తలు ఉద్యమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి స్థానంలో సిపిఐ గా పోటీ చేయాలన్నారు. స్థానికంగా పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. పార్టీలో విద్యార్థి యువజనలకు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ మానవాళి ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుందన్నారు. కమ్యూనిజం సిద్ధాంతానికి చావు లేదన్నారు. భారతీయుడైన బుద్ధుడి సిద్ధాంతం నేడు చైనా, నేపాల్ లలో ప్రసిద్ధి చెందిందన్నారు. న్యూటన్ విధానం ప్రపంచవ్యాప్తమైందన్నారు. డార్విన్ సిద్ధాంతం తిరుగులేని సిద్ధాంతంగా వెలుగొందుతుందన్నారు. ఐన్స్టీన్ మానవాళికి మార్గదర్శమైందన్నారు. ప్రపంచవ్యాప్తమైన సైన్స్ సిద్ధాంతాల వలె కమ్యూనిజం, మార్క్సిజం సిద్ధాంతం ప్రపంచం మొత్తం ఆమోదించిన సిద్ధాంతం అన్నారు. ప్రశ్నించే వాడికి సమాధానం చెప్పేలా ప్రతి కార్యకర్త నిర్మాణాత్మకంగా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పోక్సో కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

## అభినందించిన జిల్లా ఎస్పీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
జిల్లాలోని హనుమంతునిపాడు మండలానికి చెందిన మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి ఒంగోలు పోక్సో ప్రత్యేక కోర్టు సోమవారం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.7,000 జరిమానా విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ"పిల్లలు, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడేవారికి ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టం నుండి తప్పించుకునే వీలు ఉండదు. బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారు" అని పేర్కొన్నారు.

**సంఘటన వివరాలు ఇలా..**
హనుమంతునిపాడు మండలానికి చెందిన ధనేకుల తిరుపతయ్య 2000 సంవత్సరం సెప్టెంబరు 4న మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటిలో ఒంటరిగా ఉన్న 12 సంవత్సరాల బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలిక నోరు మూసివేసి అఘాయిత్యం చేసేందుకు యత్నించగా, ఆమె అరవడంతో నిందితుడు అక్కడి నుండి పారిపోయాడు. అదే రోజు సాయంత్రం తల్లిదండ్రులు ఇంటికి రాగానే బాధితురాలు విషయం తెలియజేసింది. వెంటనే తల్లిదండ్రులు హనుమంతునిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో ఎస్.ఐ వై శ్రీహరి కేసు నమోదు చేయగా, కనిగిరి సి.ఐ. కె. వెంకటేశ్వరరావు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.

**కోర్టు తీర్పు ఇలా..**
ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు వాదనలు వినిపించగా, సమర్పించిన సాక్ష్యాధారాల ఆధారంగా ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ సోమవారం నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.7,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

**అభినందించిన ఎస్పీ..**
ఈ కేసులో శిక్ష పడటానికి కృషి చేసిన అప్పటి కనిగిరి సి.ఐ. కె. వెంకటేశ్వరరావు, ప్రస్తుత కనిగిరి సి.ఐ. ఖాజావలీ, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ ఎస్కే. హుస్సేన్, కోర్టు లైజన్ ఏ.ఎస్.ఐ. ఈ.వి. స్వామి, కానిస్టేబుల్ ఎం.యల్లమందలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# బుచ్చయ్య చౌదరికి ఘన నివాళులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)
మద్దిపాడు మండలం పెదకొత్తపల్లి గ్రామం మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని బుచ్చయ్య చౌదరి పార్థివ దేహానికి పెద్దకొత్తపల్లిలోని ఆయన నివాసం వద్ద సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన విజయ్ కుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా ఎంతో మందికి సేవలు అందించిన వ్యక్తి బుచ్చయ్య చౌదరి అని ఎమ్మెల్యే అన్నారు. ఆయనతో పాటు మద్దిపాడు మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, గట్టినేనే అయ్యన్న, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, మొనపాటి రామకృష్ణ, గడ్డం రవి, తదితరులు నివాళులర్పించారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# రైతులు ఆందోళన చెందవద్దు అవసరమైన స్థాయిలో యూరియా నిల్వలు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

జిల్లాలో సాగుకు అవసరమైన స్థాయిలో యూరియాను అందుబాటులో ఉంచుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా లభ్యత, భూగర్భ నీటిమట్టం పెంపు, ఈ.టీ.పీ.ఎస్, స్వమిత్వ పథకాల అమలులో పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.

**మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు......**

జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన స్థాయిలో యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్.ఎస్.కే. స్థాయిలో ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. యూరియాలో 70% ఆర్.ఎస్.కే.లకు, 30% ప్రైవేటు షాపులకు ఇస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీపై అందించే యూరియాను ఇతర అవసరాలకు వినియోగించినా, యూరియా కొరతగా ఉందని పుకార్లు పుట్టించినా, అక్రమంగా నిల్వ ఉంచినా, అధిక ధరకు విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్.ఎస్.కే.లు, ప్రైవేటు షాపులను తనిఖీ చేసేందుకు రెవెన్యూ, పోలీస్ , వ్యవసాయ శాఖ అధికారులతో మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినందున మంగళవారం నుంచి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజూ తనకు నివేదికలు పంపించాలని చెప్పారు.

**వాన నీటిని ఒడిసి పట్టాలి**

స్వర్ణాంధ్ర సాధన కోసం ప్రభుత్వం ఎంపిక చేసిన పది ప్రాధాన్య అంశాలలో నీటి భద్రత కూడా ఒకటని కలెక్టర్ చెప్పారు. ఈ నేపథ్యంలో వాన నీటిని భూమిలోకి ఇంకింప చేయటంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ దిశగా గ్రామాల వారీగా నేటి సంరక్షణ ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. జిల్లాలో 93 గ్రామాలలో నిర్దేశిత పరిమితికి మించి భూగర్భనీటిని వినియోగించినట్లు నిపుణులు గుర్తించారని ఆమె తెలిపారు. భూగర్భ నీటిమట్టాన్ని పెంచేందుకు తొలుత ఇంకుడు గుంతల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. వాన నీటిని సంరక్షించుకోవడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే 11 వేలకు పైగా ఇంకుడు గుంతలను మంజూరు చేసామని, క్షేత్రస్థాయి నుంచి ప్రతిపాదనలు రాగానే మరో 6 వేలకు పైగా మంజూరు చేస్తానన్నారు.

**ప్రవర్తన బాగుండాలి........** ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులకు అందించడంలోనూ, వాటికి సంబంధించిన వివరాలను తెలియజేయడంలోనూ క్షేత్రస్థాయి ప్రభుత్వ సిబ్బంది ప్రవర్తన అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. హౌసింగ్ స్కీములో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం నిధులు జమ చేసిన విషయాన్ని కొందరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారికి తెలియజేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇతర పథకాల విషయంలోనూ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రవర్తన సరిగా లేకపోతే సహించబోని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది ప్రవర్తనపై ఎంపీడీవోలు నిశిత పరిశీలన ఉంచాలని కలెక్టర్ చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కీలక పత్రాలను ఈ.టీ.పీ.ఎస్. వెబ్ సైట్ లో త్వరగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న స్వమిత్వ సర్వేను కూడా వేగవంతం చేయాలని చెప్పారు. భారీ వర్షాలు, తుఫాను సమయంలో ఉపయోగపడేలా తుఫాను షెల్టర్ కేంద్రాల మరమ్మతులపై ఇప్పటినుంచే దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర విధులు నిర్వహించే విభాగాలు సంబంధిత శాఖల మార్గదర్శకాల ప్రకారం సన్నద్ధమై ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, జడ్పీ సీఈవో చిరంజీవి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకరరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి నారాయణ, గ్రౌండ్ వాటర్ , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చాకిచెర్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతు అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 25)

మండల పరిధిలోని చాకిచెర్ల రైతు సేవా కేంద్రం నందు సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం – ఉద్యాన శాఖ, నెల్లూరు జిల్లా మరియూ అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ డి హెచ్ అనురాధ, ఉద్యాన అధికారి విశాల్ గారు మరియూ అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈవో డాక్టర్ రంగనాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కల ఎంపిక , సాగు విధానం గురించి వివరించారు అదేవిధంగా మొక్కలు నాటిన దగ్గర నుండి ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు వరకు కంపెనీ నే బాధ్యత తీసుకుంటుందని వివరించారు. ఉద్యాన ఏ డి హెచ్ అనురాధ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారికి కందుకూరు సబ్ డివిజన్ ఎంపిక చేయటం జరిగిందని , ప్రభుత్వం వారు ఆయిల్ పామ్ సాగు కి ప్రభుత్వం వారు రాయితీ కింద హెక్టారుకు మొక్కల కొనుగోలు కొరకు రూ.27,599లు, మెయింటెన్స్, ఇంటర్ క్రాప్‌కు రూ.5250లు మొదటి సంవత్సరం ఇస్తున్నారు. కావున ఉపయోగించుకోవాలని తెలియచేశారు. 4 సంవత్సరాలకి కలిపి రూ.69599లు రాయితీ చెల్లించడం జరుగుతుందని తెలియచేశారు. అదే విధంగా రైతులు ఆయిల్ పామ్ సాగు కు ముందుకు రావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు స్వర్ణ, శైలజ, యోగేష్ పాల్గొన్నారు.

# ఆటోవాలా ఆకలి కేకలు

### ఉచిత బస్సు వలన జీవనోపాధిని కోల్పోతున్న ఆటో డ్రైవర్లు ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 25)

మాచర్ల పట్టణంలో జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడుతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సోమవారం నాడు ఆటో డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఆటో డ్రైవర్ల జీవన స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని చేయూతనందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లు మాచర్ల తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అబ్రహం లింకన్ మట్లాడుతూ మాచర్ల పట్టణం నుండి పలు మండల గ్రామాలకు ప్రజా అవసరాల నిమిత్తం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి వారి సామాగ్రులను తరలిస్తూ ప్రయాణికులకు అందుబాటులో ఉంటూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు నేడు జీవనోపాధిని కోల్పోయి ఆకలి కేకలతో బాధపడుతున్నారని ఆయన తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీరుస్తున్న ఆటో డ్రైవర్లు నేడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లు జీవనోపాధి పూర్తిగా కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకం (ఉచిత బస్సు పథకానికి )మేము వ్యతిరేకులం కాదు అని ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పై కనికరం చూపి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రతి ఆటో డ్రైవర్‌కు ఆటో కొనుగోలు నిమిత్తం 50 శాతం సబ్సిడీని ప్రభుత్వం కల్పించాలని, ఫ్యామిలీ ఇన్సూరెన్స్, ప్రత్యేక సంక్షేమ బోర్డు, నివాస స్థలాలు, ఇంటి నిర్మాణం జీవన భృతికిగాను సంవత్సరానికి రూ.30 వేలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కుట్రలు, అడ్డంకులు దాటుకుని రికార్డు సమయంలో మెగా డీఎస్సీ పూర్తి

### 16,347 టీచర్ పోస్టులతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్



### ప్రభుత్వ చీఫ్ విప్ జీ వీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 25)

కుట్రలు, అడ్డంకులు దాటుకుని రికార్డ్ సమయంలో మెగా డీఎస్సీ నిర్వహణ, ఫలితాలు, మెరిట్ జాబితాల ప్రకటనతో మంత్రి లోకేష్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫైల్ మీదనే తొలి సంతకం పెట్టగా, తదనంతర కసరత్తులు పూర్తి చేసి పగడ్బందీగా, పారదర్శకంగా భారీ డీఎస్సీని నిర్వహించడం, వారాల వ్యవధిలో ఫలితాలు ప్రకటించడం చారిత్రకం సందర్భమన్నారు జీవీ. డీఎస్సీ పరీక్షల ద్వారా ఇలాఒకేసారి మొత్తం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద రిక్రూట్‌మెంట్ చేపట్టినట్లు అయిందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ఇదొక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నా రు. “ఇది కేవలం ఉద్యోగాల భర్తీ కాదు, వేలాది కుటుంబాల భవిష్యత్తు నిర్మాణం” అని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంపై కడుపుమంటతో రగిలిపోయిన వైకాపా అధ్యక్షుడు జగన్ డీఎస్సీకి వ్యతిరేకంగా 24కేసులు వేయించినా అన్నీ అధిగమించి ప్రక్రియ పూర్తిచేసిన ఘనత పూర్తిగా మంత్రి లోకేష్‌కే చెందుతుందన్నారు. ఉపాధ్యాయఖాళీల భర్తీతోపాటు కూటమి అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో ఆయన తీసుకునివచ్చిన సంస్కరణల ఫలితాలు క్షేత్రస్థాయి లో కనిపిస్తున్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థలు ముందంజ వేస్తున్నాయని అన్నారు చీఫ్‌విప్ జీవీ . ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలో నిరుద్యోగ వర్గాలకు మరింత తీపి కబురుచెప్పినం దుకు వ్యక్తిగత ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. రాష్ట్రంలో అత్యధిక డీఎస్సీలు నిర్వహించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీ ప్రభు త్వాలకే దక్కుతుందన్నారు. చంద్రబాబు మొత్తం 14ఏళ్ల ముఖ్యమంత్రి హయాంలో 13 డీఎస్సీ ల ద్వారా 1,80,208 టీచర్ పోస్టులు ఇచ్చారని, ఇప్పుడు పని చేస్తున్న ఉపాధ్యాయుల్లో సగం ఆయన నియమించిన వారే కావడం మరో అరుదైన రికార్డ్‌గా తెలిపారు. తెలుగుదేశంపార్టీ గత ప్రభుత్వంలోనూ 2014-19 మధ్య రెండు డీఎస్సీల ద్వారా 18వేల టీచర్ పోస్టులు భర్తీ జరిగింద ని గుర్తు చేశారు. దీనికి పూర్తి విరుద్ధమైన రీతిలో పాలన సాగించిన జగన్ రెడ్డి అయిదేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకుండా పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు చీఫ్‌విప్ జీవీ. ఫలితంగానే అంతకు ముందు నాణ్యమైన విద్యంలో 3వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను 19 స్థానికి పడేసిన ఘనుడు జగన్ రెడ్డని ఎద్దేవా చేశారు. ప్రభుత్వబడులకి రంగులు మార్చడం తప్ప అతడు చేసింది శూన్యమన్న జీవీ పైగా టీచర్లపై కక్షగట్టి కేసులు పెట్టి వేధించి దుర్మార్గపు పాలనను 2019-24 మధ్య రాష్ట్రంలో చూశామన్నారు. మళ్లీ ఇంతకాలానికి కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ బడులకు టీచర్లు వస్తున్నారని, వారికి ప్రతినెలా 1వ తేదీనే జీతా లు అందుతున్నాయని ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# హెచ్ఐవి పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 25)

హ్యాండ్ ఆఫ్ కంపషన్ స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో మార్కాపురం మండలంలోని భూపతి పల్లి ఏపీ మోడల్ స్కూల్, తర్లుపాడు జడ్పీ



విద్యార్థులకు హెచ్ఐవి,మత్తు పదార్థాల పై సోమవారం అవగాహన కార్యక్రమం సంస్థ అవుట్ రీచ్ వర్కర్ కే అరుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎలా సోకుతుందో,దాని లక్షణాలు విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవి సోకిన వ్యక్తులకు వివిధ దశలలో వచ్చు లక్షణాల గురించి తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మనస్సు మన ఆధీనంలో ఉండదని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ ఎం తో పాటుగా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన బస్సులు తిప్పుతున్న ఆర్టీసీ







(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 25)

కాలం చెల్లినబస్సులు తిప్పుతున్న ఆర్టీసీ ఒంగోలు నుండి వయా కొండేపి కామేపల్లి ఏపీ 29.జెడ్-1387 ఈ నెంబర్ గల బస్సు కామేపల్లి నుండి ఒంగోలు వెళ్లే క్రమంలో కొండేపి లోని కామేపల్లి రోడ్డు సెంటర్ కు వచ్చేసరికి స్టీరింగ్ పనిచేయకపోవడంతో నడిరోడ్లో గంటసేపు ఆగిపోయింది ఆర్టీసీ బస్సు . దీంతో కొండేపిలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది . ఎంతసేపటికి రిపేరు కావకపోవడంతో ఒక జెసిపి సాయంతో తాడు కట్టిబస్సు రోడ్డు పక్కన ఉన్న ఆర్ఎంబి గెస్ట్ హౌస్ ముందు కాళీ ఆవరణలో జెసిబి తో పక్కన పెట్టారు. బస్సులో ఒంగోలు వెళ్లే. మహిళ ప్యాసింజర్లు చేసేదేమీ లేక దిగి వెళ్లిపోయారు ఇకనైనా ఆర్టీసీ అధికారులు కాలం చెల్లిన బస్సులను తీసివేసి కండిషన్‌గా ఉన్న కొత్త బస్సులు తిప్పాలని కొండపి నుండి కామేపల్లి వెళ్లే ప్యాసింజర్లు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## కనిగిరి డిపో నందు పరిశుభ్రత కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 25)

కనిగిరి ఆర్టీసీ డిపో పరిధిలో విస్తృతంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమానికి అనుగుణంగా ఈ పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డి పి టి ఓ సత్యనారాయణ,డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, అధికారులు,గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు,స్వచ్ఛంద సేవకులు పాల్గొని డిపో ప్రాంగణం, బస్టాండ్ చుట్టుపక్కల పరిశుభ్రత పనులు చేపట్టారు.చెత్త సేకరణ,చెత్త తొలగింపు, నీటి ట్యాంకులు, మరుగుదొడ్ల శుభ్రపరచడం, పిచ్చి చెట్లు తీసివేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ ప్రయాణీకులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రయాణించడం మా లక్ష్యమని పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సిబ్బంది మాత్రమే గాక, ప్రయాణికులు ూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా సహకరించాలి కోరారు. అధికారులు, సిబ్బందికి స్వచ్ఛంద కార్యకర్తలు కూడా చురుకుగా పాల్గొన్నారు.ఈ పరిశుభ్రత కార్యక్రమం ఫలితంగా డిపో పరిసరాలు మరింత శుభ్రంగా మారాయి. ఈ పరిశుభ్రత కార్యక్రమాల వలన కనిగిరి డిపో పరిసరాలు మరింత పరిశుభ్రంగా, పచ్చగా, అందంగా మారాతాయని ప్రయాణీకులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ధన్యవాదాలు డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు







(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, ఆగస్టు 25)

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నూజెండ్ల మండలంలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నూజెండ్ల మండల ఎమ్మార్వో జీ రమేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్, అయినవోలు ఎస్ఐ కృష్ణారావులు ఎరువుల భౌతిక నిలువలు, ఇపిఓఎస్ఎస్, స్టాక్ నిలువలు పరిశీలించారు. ఇన్వాయిస్‌లు, రైతులకు ఇచ్చే బిల్లు బుక్కులను వెరిఫై చేశారు. అనంతరం ఎరువుల దుకాణాల యజమానులకు ఎమ్మార్పీ రేట్లకే ఎరువులను విక్రయించాలని కోరారు. రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు.

# విద్యార్థులు లక్ష్యాల సాధన కృషి చేయండి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

### చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ఘనంగాఎస్ ఎస్ ఎన్ జూనియర్ కాలేజ్ ఈఫోరియా ఫెస్ట్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కృషి చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. స్థానిక మంగమూరు రోడ్ లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జూనియర్ కళాశాల ఈ పోరియా ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల డైరెక్టర్ వై సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ దామచర్ల కుటుంబంతో ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత





రామకృష్ణారెడ్డికి విడదీయరాన్ని అనుబంధం ఉందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగాఉండాలని తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకోవాలన్నారు.బాగా చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నగదు బహుమతులను అందజేస్తుందన్నారు . డిజె ట్రస్ట్ ద్వారా 100 మంది పేద విద్యార్థులను చదివిస్తున్నామన్నారు. విద్యాసంస్థల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దామచర్ల హామీ ఇచ్చారు. ఎస్ ఎస్ ఎన్ విద్యాసంస్థల అధినేత వై రామకృష్ణారెడ్డిమాట్లాడుతూ ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో జిల్లా తో పాటు రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధించామన్నారు.భవిష్యత్తులో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకుస్కాలర్షిప్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివానంద రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, డివిజన్ అధ్యక్షులు పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపక అధ్యాపక, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల పాపపై హింసించిన కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

మూడు సంవత్సరాల పాపను హింసించిన కేసులో నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ ఒంగోలు ప్రత్యేక ప్రథమ శ్రేణి న్యాయమూర్తి (ఎక్సైజ్) కోర్టు న్యాయమూర్తి కోమలి వల్లీ సోమవారం తీర్పు ఇచ్చారు.

నాగులుప్పలపాడు మండలం, మాచవరం గ్రామానికి చెందిన భూపతి సుధీర్ ఒక మహిళతో సన్నిహిత సంబంధం పెట్టుకున్నాడు. ఆ మహిళకు ఉన్న మూడు సంవత్సరాల పాపను అడ్డుగా భావించి, తరచుగా కొడుతూ చిత్రహింసలకు గురిచేశాడు. ఈ విషయాన్ని గుర్తించిన శిశు సంరక్షణ అధికారి పురుషోత్తమరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పోలీసుల దర్యాప్తు – ఛార్జ్‌షీట్**

ఈ కేసును అప్పటి నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ అధికారి కె. పాండురంగరావు నమోదు చేశారు. అప్పటి ఎస్ఐ ఎ. శశికుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నిందితుడిపై ఛార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. ప్రభుత్వ తరఫున అదనపు ప్రజా అభియోగ అధికారి పి శ్రావణ్ కుమార్ వాదించారు. పోలీసులు సమయానికి సాక్షులను కోర్టులో హాజరుపరుస్తూ, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మార్గదర్శకత్వంలో విచారణను ముందుకు నడిపారు. సరైన సాక్ష్యాధారాలతో నిందితుడిపై నేరాన్ని నిరూపించారు.

**న్యాయస్థానం తీర్పు ఇలా..** అన్ని వాదనలు, సాక్ష్యాధారాలు పరిశీలించిన అనంతరం కోర్టు నిందితుడు భూపతి సుధీర్ కు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. ఈ కేసులో చురుకైన పాత్ర పోషించి న్యాయస్థానం ద్వారా నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి నాగులుప్పలపాడు ఎస్ఐ ఎ శశికుమార్, ప్రస్తుత ఎస్ఐ షేక్ రజియా సుల్తానా బేగం, హెడ్ కానిస్టేబుల్ కె. పాండురంగరావు, కోర్టు కానిస్టేబుల్ డి ఎల్ నారాయణ, ఎస్ హరికృష్ణలను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పొగాకు కొనుగోళ్లలో సమతుల్యం పాటించాలి

### కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

పొగాకు కొనుగోళ్లలో సమతుల్యం పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలో పొగాకు కొనుగోళ్లపై బోర్డు రీజనల్ మేనేజర్ ఎస్.రామారావు, ఐటిసి మార్కెటింగ్ మేనేజర్ రాజుదొరైలతో సోమవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా చర్చించారు. కొనుగోళ్లకు సంబంధించి పొగాకు కంపెనీలు ఇచ్చిన ముందస్తు రిక్వైర్మెంట్స్, జిల్లాలో పొగాకు ఉత్పత్తి, ఇప్పటివరకు కొనుగోలు, బ్యాలెన్స్ వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. లో గ్రేడు పొగాకును ఎక్కువగా తిరస్కరిస్తున్నట్లు ( నో బిడ్) వార్తలు వస్తున్నాయని, అన్ని రకాల ఉత్పత్తులను కంపెనీలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ దిశగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఐటిసి మార్కెటింగ్ మేనేజరుకు చెప్పారు.

# బాల్య వివాహాలతో గర్భదారణ సమయంలో విపత్కర పరిస్థితులు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 25)

బాల్య వివాహాల వలన ఒక మహిళ యొక్క శరీరం పూర్తిస్థాయిలో ప్రసవానికి సిద్ధం కాదని వీటి వలన ఆర్థికంగానూ శారీరకంగానూ సామాజికంగానూ ఎంతో బాధపడవలసి ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయ మూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఈ రోజు టంగుటూరి పట్టణంలోని మండల అధికారి కార్యాలయంలో రాష్ట్రం న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం నిర్వహించిన అవగాహన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రత్యేకించి షెడ్యూల్ ట్రైబ్ తరగతుల్లో ఈ రకమైన బాల్య వివాహములు ,గర్భధారణ సమయంలో అనుకోని విపత్కర పరిస్థితిలో ఏర్పడుతున్నాయని ఈ అంశాల మీద సంబంధిత వర్గాలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టంగుటూరు మండల తాసిల్దార్ జి ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలతో కలిసి రెవిన్యూ శాఖ అనే అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తుందన్నారు. మరి ముఖ్యంగా అర్హులైన వారికి ఆధార్ కార్డులు ఇప్పించడంలో ఎంత సమన్వయం ఎంత పని






చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి సి.డి.పి.ఓ. సి.హెచ్. మల్లేశ్వరి, ప్రభుత్వ వైద్యులు బాలాజీ అశోక్, సబ్ ఇన్స్పెక్టర్ నాగమల్లేశ్వరరావు, న్యాయ సేవా సహాయకులు వావిలాల సదాశివ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.